
MAMATA
COMBINES
కంబైన్స్
పల్లె పడుచు
సంగీతం: ఎస్. రాజేశ్వరరావు
రచన: బొల్లిముంత శివరామకృష్ణ

నటీనటులు

శారద, కృష్ణంరాజు, అంజలీదేవి, విజయలలిత, త్యాగరాజు, మిక్కిలినేని, రాజ్ బాబు

రమాప్రభ, సాక్షిరంగారావు, సురభి బాలసరస్వతి, జ్యోతిలక్ష్మి, రావికొండలరావు,

వెంకటేశ్వరరావు, జూనియర్ భానుమతి, బేబీ సుమతి

మరియు

పవిత్ర గోమాత 'లక్ష్మి'

గెస్ట్ ఆర్టిస్ట్ : అల్లురామలింగయ్య

కథా సంగ్రహం

పల్లెపడుచు గౌరి తండ్రి శంకరయ్య. ఆమె నేస్తం గోమాత 'లక్ష్మి'తో దిగుల్లేకుండా, కులాసాగా జీవితం గడుపుతోంది. శంకరయ్య రైలు గేట్‌మన్. అతనికి గౌరి పంచ ప్రాణాలు. వయసొచ్చిన పిల్ల ఎంత చలిపిగా తిరుగుతున్న ఆనందించే మనస్తత్వం అతనిది. కూతురు సౌశీల్యంపై అతనికి అపారమైన విశ్వాసం.

కుంటి కులాసం శంకరయ్యకు దగ్గరవాడు. గౌరిని పెళ్ళాడాలని వువ్విళ్ళూరుతున్నవాడు. కాని ఆమెకు అతనిపై మనసులేదు సరికదా ఏవగింపుపాలే ఎక్కువ. తనను నిరాకరించిందన్న ఉక్రోషంతో ఆమెపై పగ సాధించాలనుకుంటాడు.

జగదాంబ కొడుకు చినబాబు. పెద్ద జమీందారికి యజమాని. కాని జమీందారి విషయాలేవీ పట్టించుకోకుండా విచ్చలవిడిగా వీరవిహారం చేసే జల్సారాయుడు. ఈ జల్సారాయుణ్ని బుట్టలోవేసి డబ్బు కొట్టేయాలని ప్లాన్ వేస్తాడు భుజంగం, అతని పథకం ప్రకారం లీల అనే వెన్నెల విసనకర్రను ఎరగా వేస్తాడు. చినబాబు అతని వలల్లో చిక్కుకుని లీలతో ప్రణయాన్ని సాగించటమే కాక, ఆమెను ఇంటి కోడలుగా తమ యింటికే తీసుకొస్తాడు.

జగదాంబ ఒకనాడు సముద్రస్నానం చేస్తుండగా నీటిలో కొట్టుకుపోతుంటే—ప్రక్కన స్నానం చేస్తున్న గౌరి ఆమెను కాపాడి ఒడ్డుకు చేరుస్తుంది. తనకు ప్రాణదానం చేసిన గౌరిపై ఆమెకు ఎంతో గౌరవం కలుగుతుంది.

కులాసం గౌరిని పొందలేక పోయాననే నిరాశతో తనకు బాకీ ఉన్న మూడువేల రూపాయలకుగాను, 'లక్ష్మి'ని లాక్కెళ్ళి అమ్మేస్తాడు. ఈగోవు అనాడు తనను సముద్రంలో కాపాడిన గౌరిదేనని జగదాంబ తెలుసుకుని, ఆమెకు కబురుచేసి దాన్ని మళ్ళీ ఆమెకే అప్పగించింది.

చిద్విలాస పురుషుడైన చినబాబు దృష్టిలో గౌరి పడింది, ఆమెను అందరు స్త్రీలలా చూడలేకపోయాడు, ఆమెలో ఏదో పవిత్రత, అమాయికత్వం అతనికి గోచరించాయి. ఆమెను పెళ్ళిచేసుకుంటా

నంటాడు. పెద్దల అంగీకారాన్ని పొంది ఆమెను వివాహమాడాడు.

కాని భుజంగానికి ఈ పెళ్ళి పచ్చి వెలగకాయలా మింగుడు పడలేదు, తన పథకానికి గౌరి అడ్డుతగులుతున్నదని గ్రహించి, లీలను రెచ్చగొట్టాడు, లీల గౌరిని అవమానించింది, తొలిరాత్రి కూడా చినబాబు, గౌరీలు కలుసుకోలేకపోయారు.

గౌరి ఆ యిల్లు వదిలింది. తిరిగి తిరిగి ఒక పాడుబడ్డ సత్రానికి చేరింది అక్కడామెపై దొంగతనం మోపబడి జైలుపాలయింది. చినబాబుకు ఆ విషయం తెలిసి ఆమెను విడిపించి సత్రానికి తీసుకు వచ్చాడు. ఆ సత్రం మేనేజరుగా ఉంటున్న పూజారిని చూసేసరికి చినబాబు నిర్ఘాంతపోయాడు. ఆ పూజారిని తాను హత్యచేశానని నమ్మించి ఉన్నాళ్లా భుజంగం తనను ఉచ్చుల్లో పెట్టాలని ఆడిస్తున్నాడు.

పూజారి హత్యా రహస్యం ఏమిటి?

భుజంగం లీల ఏమైనారు?

గౌరి జీవితం ఏమైనది?

గోమాత లక్ష్మి సాహసాలు ఫలించాయా?

తెరమీద చూడండి.

పాటలు

పాట: 1.

రచన-కొసరాజు

సంగీతం-ఎస్. రాజేశ్వరరావు

పాడినవారు-పి. సుశీల:

పల్లవి॥ పదవే పోదాం పదవే
బంగారపు కొండవు గదవే
మూగ బాసలతో మురిపించే
నా ముద్దుల లక్ష్మీ పదవే—

(పదవే పోదాం)

చరణం: 1: మీ పాలు త్రాగి మా పాపాయిలు
కిలకిల్లాడుతు వున్నారు
కిలకిల్లాడే మిమ్ము చూచుకుని
పరవశించి పోతున్నారు

మీ చల్లని చూపే లేకుంటే
మీరే అండగ నిలబడకుంటే
రైతుకు బ్రతుకే లేదులే
దేశం ముందుకు పోదులే....

(పదవే పోదాం)

చరణం: 2: మీ బిడ్డలు ఈ భూమిని దున్ని
పాటుకు తెస్తూ వున్నారు
పల్లెటూరి చిన్నన్నలు అందులో
పైరు పచ్చలేస్తున్నారు....
పంటలు పండక పోతేనూ
పొలాలు బీడూ పడితేనూ ...
బడాయి కొడుతూ తిరిగే బస్తీ
బాబులు పస్తుల పాలేనూ...

(పదవే పోదాం)

చరణం: పల్లెపడుచుకూ పాడి ఆవుకూ
కలదులే ఋణానుబంధం
ఎన్ని జన్మలూ పడిమారిన సరే
విడిపోదులే యీ అనుబంధం
ఒకరికి ఒక్కరి సహకారం
వుంటే ఎప్పుడూ వుపకారం
ఆ విశ్వాసంతో మిమ్మెప్పుడు
పువ్వుల పూజిస్తారు జనం...

(పదవే పోదాం)

పాట 2: రచన–దాశరధి

సంగీతం–ఎస్. రాజేశ్వరరావ్

పాడినవారు: ఎస్. పి. బాలసుబ్రమణ్యం;

మరియు బృందం

పల్లవి: మందేసి చూసుకో: లోకమే అందం:

చక్కనైన చిన్నది పక్కనుంటె స్వర్గం:

(మందేసి చూసుకో)

చరణం: 1: ఓ సీతాకోక చిలుకల్లారా చిందులు వేయండి-

అందించండి:

మధువందించండి:

వయసందించండి:

వలపందించండి:

మీ ముద్దులతో వెచ్చవెచ్చగా విందులు చేయండి...

(మందేసి చూసుకో)

చరణం: 2: గలగలపారే చిలిపి వయసులో అలలై లేవాలి...

కొండలు కోనలు దాటాలి....

లోయలు లోతులు చూడాలి....

ఏటివాలులో: నీటిజాలులో:

జోరుజోరుగా ఈదాలి....

కిలకిల నవ్వే కన్నెల నడుమ కలలే పండాలి....

(మందేసి చూసుకో)

చరణం: 3: అతను: జీవితమేమంటున్నదీ?...

ఆమె-: అనుభవించ మంటున్నదీ...

అతను-: కౌగిలి ఏమంటున్నదీ?....

ఆమె-: ఒకటై పొమ్మంటున్నది....

అతను-: యవ్వన మేమంటున్నదీ?....

ఆమె-: ఆశ తీర్చమంటున్నదీ...

అతను-: అంతా కలిసి ఆనందానికి అంతుచూడాలి....

మందేసి చూసుకో)

పాట: 8: రచన: దాసం గోపాలకృష్ణ

సంగీతం-: ఎస్. రాజేశ్వర్రావ్:

పాడినవారు-: ఎస్ పి బాలసుబ్రమణ్యం:

ఎల్. ఆర్. ఈశ్వరి

పల్లవి-: అతను-: వత్తా వేంటే-పిల్లా వత్తావేంటే
నాతో వత్తావేంటే-పనికి వత్తావంటే

ఆమె-: అఁ ...

అతను-: కూలికి వత్తావంటే

ఆమె-: వత్తానెహె-సోగ్గా వత్తానెహె
నీతో వత్తానెహె పనికి వత్తానెహె।

అతను-: ఆహాఁ....

ఆమె-: కూలికి వత్తానెహె....

చరణం-1)

అతను-: ఎర్రా ఎర్రనిదానా-ఏపైనా వయసుదానా।
ఎర్రెత్తేలాగ పైట ఎగాదిగా ఏసుకుంటు
మువల పట్టాలెట్టుకున్న ముంత మామిడిపండోయ్।

ఆమె-: ఓర్రెలా:-
నీరుకావి పంచోడ-నిమ్మకాయ వాటమోడ
మోసేతి పొంక మేట-మోకాలిబింకమేట
పదవదరా పనిలోకి పసాగిసా తేలుస్తా।- (వత్తా)

చరణం: 2):

అతను: సలాలమ్మ సూతికాడ-నల్లతుమ్మ సెట్టునీడ
కోపులెత్తే గిత్తల్ని కాపుకాసుకోవాలి
మేతబాగ మేపాలి-సూతిపిల్ల తోడాలి....

ఆమె-: ఓరబ్బో।....
పని అంటే పడి సత్తా-సైయ్యంటే సైయ్యంటా।
పద్దన్నం తినివత్తా-పొద్దుపోయేదాకుంటా।-
వొల్లు దాసుకోడమంటే వల్లమాల రోతరోయ్।
అబ్బ, వల్లమాల రోతరోయ్....(వత్తా)

చరణం: 3:

అతను-: గరపసేను సుట్టూను
గట్టులంక లెయ్యాలి।

ఆమె-: గడుసుతనం సూపరా!
గడ్డపార పట్టరా!

అతను-: నాగలినే దున్నుతాను
నారునువ్వు నాటాలి

ఆమె-: దమ్ములుంటె సూసుకో
పందెమేసి కాసుకో

అతను-: గోదావరి యీడినోణ్ణి
గొప్పలు సాలించవే

ఆమె-: ఓడిపోతె ఒట్టురా
కోటిపెట్ట ముడుపురా!
నీకు కోటిపెట్ట ముడుపురా! (వత్తా)

పాట: 4: రచన-ప్రయాగ
సంగీతం-ఎస్. రాజేశ్వర్రావ్
పాడినవారు-: సుశీల-బృందం

పల్లవి-: ఆహ పేదలపాలిటి పెన్నిధివమ్మా
వేదకాలపు వేలుపువమ్మా!
చల్లని తల్లీ-మా పాలీ కల్పవల్లి

చరణం: 1) పాలకడలిలో నీవు వెలిశావమ్మా
జాబిల్లి తోబుట్టువైనావమ్మా
మా పల్లె ఇలవేల్పు నీవేనమ్మా
శతకోటి దండాలు తరాల వరాల తల్లివి నీవే

చరణం-: 3) ఓ... యదువంశ కులదీపుడే గోపాలకృష్ణుడు
గోపకాంతల నేలినాడే
గోవర్ధన మెత్తాడే....గోవులనూ కాచాడే....
గోవులే మన భాగ్య మనెనమ్మా!....
ఆహా ఓహో-

చరణం-:(కోరస్) సిరిమువ్వలే కడతాములే
సరిగంచు శాలువ వేస్తాములే
పూలిస్తా పళ్ళిస్తా పాదాలూ పూజిస్తా
కనురెప్పలా మము కాచావమ్మా
కనకాభిషేకాలు చేస్తామమ్మా

కోరస్-: సిరిమువ్వలే కడతాములే
సరిగంచు సాలువ వేస్తాములె ...

ఆమె-: సందడిగా మేమంతా సంబరాలు చేస్తాము

కోరస్-: సిరిమువ్వలే...

పాట: 5:

రచన-: ఆరుద్ర

సంగీతం-: ఎస్ రాజేశ్వర్రావ్

పాడినది: సుశీల-

వసువాల పానుపుపైన
పన్నీటి వాన కురిసె
మురిపాల మోహాల
తొలిరేయి విరిసే....

పల్లవి-: నీ ఇంటి ఇల్లాలినోయ్
నీ జంట సిదజాలనోయ్
ముద్దు ముచ్చట్లతో
మోజు తీరాలి. . హాయ్

చరణం : మేలి ముసుగు బరువాయెరా!
జిలుగుచీర దిగజారెరా!
పూలరయిక బిగువాయెరా!
గదిలోన ఇంక వెలుగేలరా!
మసక చీకట్లలో
వేడి కౌగిళ్ళలో
మనసు తీరాలి.,..హాయ్....హాయ్...

(నీ ఇంటి)

చరణం: 2) ఒళ్ళంతా ఎంతో వేడాయెరా!
నా ఒంపులన్నీ ఉప్పొంగెరా!....
ఒడిలోన నేను వాలానురా!.,..
మన బ్రతుకులొకటై పోవాలిరా!....
నాటి ప్రియురాలిని-నేటి ఇల్లాలిని
వదలి పోలేనురా

(నీ యింటి ఇల్లాలినోయ్)

పాట-6

రచన-కొసరాజు

సంగీతం-ఎస్. రాజేశ్వర్రావ్

పాడినవారు-పి. సుశీల

పల్లవి॥ పదవేపోదాం పదవే
బంగారపు కొండవు గదవే
మూగబాసలతో మురిపించే-నా
ముద్దుల లక్ష్మీ పదవే

చరణం: ఊరు విడిచి పోతున్నాము
దారి కనబడక ఉన్నాము
ఒకరి కొకరము మనమే దిక్కు
ఏమౌతుందో మన బ్రతుకు
వర్షపు జడుకూ పాటి అవుకూ
కలిపెనె ఋణానుబంధం
జన్మ జన్మలకు మన ఇద్దరికీ
విడిపోదులే ఈ అనుబంధం....

పల్లవి-: నడవే పోదాం నడవే
బంగారపు కొండవు గదవే
మూగదానలతో మురిపించే-వా
ముద్దుల లక్ష్మి నడవే!....

పాట: 7

రచన-కొసరాజు
సంగీతం-ఎస్ రాజేశ్వర్రావ్
పాడినవారు-పిఠాపురం-వసంత-

ఆమె-: తింటాని కొచ్చావా ఓ మామయ్యో!....
వుంటాని కొచ్చావా ఓ మామయ్యో! ఊరి-
వుంటాని కొచ్చావా చెప్పవేమయ్యో!

చరణం: 1) ఆమె:-గుత్తంగా వండాను గుత్తొంకాయ
కరకర వేయించాను కాకరకాయ

అతడు-: నషాళాని కంటుతుంది ఆవకాయ
దిమ్మతిరిగిపోతుంది.... నీ తలకాయ

చరణం: 2 అతడు-: గుమగుమ గుమలాడుతుంది కోడిపులావు
కుర్మావాసన తగిలితె గుమ్మౌతావు!....

ఆమె-: రుచి చూస్తే వదలవులే బంవరు రొయ్యా!
వట్టుపట్టి చూపిస్తా తప్పాదియ్యా....
(తింటాని)

చరణం: 3 ఆమె-: వన్నెవన్నె చిలకల్ని చూశావయ్యా

అతడు-: ఎన్నెన్నో కొంపల్ని తీశావయ్యా!

ఆమె-: వంట ఇంటి కుందేలూ అయినావయ్యో-

ఇద్దరూ-: పట్టిన దయ్యాన్ని వదల కొడతామయ్యో!
(తింటాని కొచ్చావా

సాంకేతిక నిపుణులు

మూలకథ :	చిన్నప్పదేవర్
చిత్రకథ :	దాసం గోపాలకృష్ణ
మాటలు :	బొల్లిముంత శివరామకృష్ణ
పాటలు :	ప్రయాగ, దాశరథి, కొసరాజు దాసం గోపాలకృష్ణ, ఆరుద్ర
సంగీతం :	ఎస్. రాజేశ్వరరావు
నృత్యాలు :	హీరాలాల్
డైరక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫి :	ఎస్. జె. థామస్
దుస్తులు :	సుబ్బారావు
మేకప్ :	అప్పారావు
ప్లేబ్యాక్ :	సుశీల, బాలసుబ్రహ్మణ్యం, ఎల్. ఆర్. ఈశ్వరి, వసంత, పిఠాపురం
ఆర్ట్ :	కళాధర్
స్టూడియో :	వాహినీ, వీనస్
అసోసియేట్ డైరెక్టర్ :	జయకుమార్
అసిస్టెంట్స్ :	కొలను శేషగిరిరావు ఎ. రాఘవేంద్రరావు సి. హెచ్. కృష్ణారావు
స్టిల్స్ :	ఐ. అర్జునరావు B. Sc. D.F.T.
పబ్లిసిటి :	మౌళీస్
ప్రెస్ రిలేషన్స్ :	కొలను బ్రహ్మానందరావు
నిర్వహణ :	ఆర్. టి. చారి
ప్రొడక్షన్ కంట్రోలర్ :	పెనుమాక చంద్రమౌళి
సహనిర్మాత :	వి. సత్యవాణీ ప్రకాశం

నిర్మాత : వాశిరాజు ప్రకాశం — రూప్కు, దర్శకత్వం : కె. సత్యం


పల్లె పడుచు
వాశిరాజుప్రకాశం
కె.సత్యం